

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం । 4 । అక్టోబర్ । 2023 । పేజీలు : 9


## ఓటర్ జాబితాలో పేర్లు సరిచూసుకోండిః కలెక్టర్

**సూర్యాపేట అక్టోబర్ 03 మనం ప్రతినిధిః** ఓటరు కార్డులో తమ పేర్లు, ఇతర అంశాలలో తప్పులు ఉంటే సరిచూసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. మంగళవారం ఐడిఓసిలో చెక్ యువర్ ఓట్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లాలోని అన్ని తహసిల్దార్, ఆర్డీఓ కార్యాలయాలలో చెక్ యువర్ ఓట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ఓటర్ తమ పేర్లు ఉన్నాయో లేవో సరిచూసుకోవాలని, పేర్లు లేకపోతే వెంటనే సంబంధిత అధికారులను




సంప్రదించాలని కోరారు.

# హతవిధి..

# ఇదేం చోద్యం..?



**సూర్యాపేట అక్టోబర్ 03 మనం ప్రతినిధిః**

అధికారులు అవలంభిస్తున్న విధానాలు.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు అబాసుపాలు చేసే దుస్థితి ఏర్పడుతుంది..... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ధిదారుల ఎంపికలో సైతం కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతున్న కారణంగా అనేక పథకాలు బజారున పడుతు ప్రభుత్వ ప్రతిష్టను తుంగలో తొక్కే పరిస్థితి దాపరించింది....... అక్రమార్కుల చేతులలో పడి అర్హులకు కంటతడిని మిగిలిస్తు.... అగ్రహాఆవేశాలకు గురి చేస్తున్నాయి...... డబుల్ బెడ్‌రూమ్‌ల ఎంపికలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు అటు రాష్ట్ర సర్కార్‌ను, ఇటు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలకు నమ్మకం లేకుండా పోతుంది...... అయిన ఉన్నత అధికారులు కిక్కురమనకపోవడం దురష్టకరం..... సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఇటీవల ఉమ్మడి నల్లగొండను పర్యటించిన నేపథ్యంలో పేట జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున డబుల్ బెడ్‌రూమ్‌ల పంపిణి కార్యక్రమాన్ని అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు అమిత ఉత్సహాంతో కొనసాగించిన విషయం విధితమే...... అయితే లబ్ధిదారుల ఎంపిక విషయంలో సంబంధిత రెవెన్యూ శాఖ కు చెందిన అధికారులు వ్యవహారించిన తీరు అనేక ..

- అనర్హులకు రెండు పడకల గదులా..?
- పేట జిల్లా కేంద్రంలో విచిత్ర పరిస్థితి
- లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలకు కారణమేంటి..?
- కళ్లులేని కబోదుల్లా అధికార యంత్రాంగం
- పలు వార్డులలో ప్రజాప్రతినిధులను నిలదీస్తున్న ఆశావహులు

## విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహార చతుర్థిపూజలు



**హుజూర్‌నగర్,అక్టోబర్3, మనంన్యూస్ః** పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో మంగళవారం సంకటహార చతుర్థిపూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విఘ్నేశ్వరున్ని ప్రత్యేకంగా పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలతో, పూలమాలలతో అలంకరించి వేధపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. సంకటహార చతుర్థి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు.ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు పశ్య శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కోశాధికారి తండు సైదారత్నం, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## వార్డులలో అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన పెంచుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి, అక్టోబర్ 3 (మనం న్యూస్):** మున్సిపల్ వార్డులలో అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ కృష్ణారెడ్డి మున్సిపల్ వార్డు ఆఫీసర్లకు సూచించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్లకు మున్సిపల్ చట్టం, మున్సిపల్ అభివృద్ధి పనుల నిర్వహణపై ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2019 తెలంగాణ పురపాలక చట్టంపై వార్డు ఆఫీసర్లు అవగాహన పెంచుకోవాలని, చట్టంలో పేర్కొన ప్రకారం ప్రతి ఒక్క మున్సిపల్ వార్డుకు ఒక వార్డు ఆఫీసరును నియమించడం జరిగిందని, వార్డులలో ఏ సమస్య వచ్చినా మీరు బాధ్యతతో ప్రజాప్రతినిధులు, అధికారుల సహకార సమన్వయంతో పనులు నిర్వహించాలని, వార్డులలో అభివృద్ధి మీ బాధ్యత అన్నారు. ఫైనాన్స్ కమిషన్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మున్సిపల్ వార్డులలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పారిశుద్య రంగంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి నుండి వంద శాతం తడి పొడి చెత్త వేరుగా సేకరించి డంప్ యార్డుకు తరలించే ఏర్పాట్లు చేయాలని, అన్ని ప్రభుత్వ ప్లేసులలో పారిశుద్య పనులు చేపట్టాలని, ప్రతి ఇంటికి నల్లా ఉండేలా చూడాలని, త్రాగునీటి సరఫరాపై ప్రత్యేకంగా పరిశీలించాలని, పైపులైన్ లీకేజీ సమస్యలను గుర్తించి. పునరుద్దరించాలని, వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడరుతో రెగ్యులర్ గా క్లోరినేషన్ చేయించాలని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పర్యవేక్షణ ఉండాలని అన్నారు. వార్డులలో హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్లకిరువైపులా మొక్కలు నాటాలని, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో బ్లాక్ ప్లాంటేషన్ చేపట్టాలని, ఖాళీ స్థలం చిన్నదైనా మొక్కలు నాటాలని, ప్రభుత్వ ఆఫీసు కార్యాలయాల చుట్టూ ప్లాంటేషన్ చేపట్టాలని, పట్టణ ప్రకృతి వనాల కోసం చిన్నదైనా సరే ఏర్పాటు చేయాలని, వాటరింగ్ ముఖ్యమని, మొక్కలు బతికేలా చూడాలని, 85 శాతం మొక్కల సంరక్షణ ముఖ్యమని మున్సిపల్ నర్సరీలు, ట్రీ పార్కులు, పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ పనులను చేపట్టాలని, 10 శాతం గ్రీన్ బడ్జెట్ ను పూర్తిగా పచ్చదనం పెంపునకు వినియోగించాలని అన్నారు. వార్ధులలో మురికి కాలువల పారిశుద్య పనులు పర్యవేక్షించాలని, అంటు వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని, ఫాగింగ్ పనులు, దోమల నిర్మూలన, సింగిల్ యూజ్ పాస్టిక్ నిషేధం పనులను పర్యవేక్షించాలని, వార్ధులలో ఆసరా పెన్షన్ దరఖాస్తులను పక్కాగా పరిశీలించాలని, సిసి రోడ్లు, డ్రైనేజీల పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం పట్ల మీయొక్క పనితీరు మెరుగ్గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రముంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ భాస్కరరెడ్డి, ఆలేరు మున్సిపల్ కమిషనర్ చక్రపాణి వార్డ్ ఆఫీసర్లకు మున్సిపల్ చట్టం, అభివృద్ధి కార్యక్రమాల అమలు పట్ల అవగాహన కల్పించారు.

# గ్రామపంచాయతీలో నమోదైన ప్లాట్లలో అక్రమ కట్టడాలు

- గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ భర్త
- సర్పంచ్ భర్త పై చర్య తీసుకోవాలంటున్న గ్రామ ప్రజలు
- నన్ను ఇబ్బంది పెడుతున్న సర్పంచి  భర్త కారింగ్ నరసింహ పై చర్య తీసుకోవాలి....



**నాంపల్లి :** ఉమ్మడి గ్రామపంచాయతీ అయినా శ్యామలపల్లి, గ్రామ పంచాయతీకి చెందిన గానువల్లి గ్రామంలో మేకల అంజయ్య అనే వ్యక్తి, గ్రామంలోని ఉన్న పదుల సంఖ్యలో ఉన్న ప్రజలు ఆ యొక్క గ్రామ కంట భూమిలో ఇండ్లు నిర్మించుకున్నప్పటికీ ఇతను కలిగి ఉన్న 240 చదరపు గజాలలో పశువుల పేడ పోసుకుంటూ ఆ యొక్క స్థలమును రివిజన్ రిజిస్టర్లో నమోదు చేసుకున్నాడు. ఇది ఇలా ఉంటే అన్ని ఉన్నా అల్లుళ్ల నోట్లో శని అన్నట్లు గాలుగువల్లి సర్పంచ్ భర్త అయినా కారింగు నరసింహ తన ఆగడాలు ఇంత అంత లేకుంట పోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్పంచి భర్త చేసేటువంటి కబ్జాలలో ఊరి ప్రజలను బెదిరించుకుంటూ తన భూమిలోకి వెళ్లాలంటే ఆ భూమి కూడా రిజిస్టర్ చేసుకున్నాడని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మేకల అంజయ్య ఉన్నటువంటి ప్లాట్లలో ఎందుకు గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపన చేస్తున్నారని పలువురు ప్రశ్నించగా ఎదురు మాట్లాడితే బాగుండదు అని బెదిరింపులకు పాల్పడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ ఆఫీసర్, మరియు మునుగోడు శాసనసభ్యులకు, నాంపల్లి తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించినప్పటికీ సర్పంచి భర్త మాత్రం అంటి ముట్టనట్టుగా ఉంటున్నాడని వారు అంటున్నారు. నాంపల్లి తాసిల్దార్ గొడవలు లేకుండా ఉన్నటువంటి మూడు గంటల భూమిని చూసుకోవాలని సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్లు కలిసి ఎవరికీ ఇబ్బంది పెట్టకుండా గ్రామానికి సంబంధించిన మూడు గుంటల భూమి ఎక్కడున్న గ్రామపంచాయతీ భవనం కట్టుకోవచ్చని వారన్నారు. కానీ సర్పంచ్ భర్త మాత్రం ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లను కలుపుకోకుండా సొంత నిర్ణయాలు చేసి మేకల అంజయ్య ప్లాట్లు ఎలా ఆక్రమిస్తారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా పై అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి ఊరికి దూరంగా ఉన్న ఖాళీ స్థలంలో గ్రామపంచాయతీ నిర్మించి మేకల అంజయ్యకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమాన్ని దెబ్బ కొట్టాలనుకుంటున్న ప్రభుత్వం

## టెండర్ రాక ముందుకే డబుల్ రోడ్ల శంకుస్థాపన



**నాంపల్లి :** నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన ఉద్యమాన్ని దెబ్బ కొట్టడానికి నాంపల్లి-కొండమల్లేపల్లి డబుల్ రోడ్డు టెండర్లు పూర్తికాకుండానే స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శిలాఫలకం వేయడానికి అధికార బి ఆర్ఎస్ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. శిలాఫలకానికే పరిమితం కానున్న డబల్ రోడ్డు పనులు. ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో మళ్లీ ఎమ్మెల్యేగా ఎన్నికైతేనే రోడ్డు పూర్తవుతుందని అధికార పార్టీ నాయకులు ఆమె వర్షం కురిపించే అవకాశం ఉంది. ఇప్పటివరకు నాంపల్లి మండల వ్యాప్తంగా ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు. ఏ ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వలేదు. నాంపల్లిలో ఎలాంటి ఆసుపత్రి నిర్మించలేదు. బస్ స్టేషన్ నిర్మాణం జాడలేదు. భూమి పూజ పూర్తయిన బస్ స్టేషన్ స్థలం పరిశీలన జరగలేదు. స్థలానికి సంబంధించి ఎలాంటి అనుమతులు రాలేదు. నాంపల్లి లో డిగ్రీ కళాశాలకు అతీగతి లేదు. పూర్వపు తాలూకా ోకేంద్రం నాంపల్లి ని అన్ని రంగాలలో వెనుకబాటుకు గురి చేశారు. మళ్లీ ప్రజలను మోసం చేయడానికి అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు ప్రయత్నాలు కొనసా గిస్తు న్నారు. పూ ర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లిని రెవిన్యూ డివిజన్ కాకుండా, నియోజకవర్గ కేంద్రముగా మారకుండా, కుట్రలు కుతంత్రాలు జరుగుతూనే ఉన్నాయి. నాంపల్లి మండలంలో నిర్మిస్తున్న ప్రాజెక్టు నీటిని దోపిడీ చేయడానికి ప్రయత్నాలు చురుకుగానే కొనసాగుతున్నాయి. నియోజకవర్గానికి మంజూరైన 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడకుండా భువనగిరి జిల్లా చౌటుప్పల్ హెచ్ఎండిఏ పరిధిలో వంద పడకల ఆసుపత్రి అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గానికి మంజూరైన గురుకుల పాఠశాలను చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్లో ఏర్పాటు చేశారు. నాంపల్లికి మొండి చేయి తప్ప ఏమీ మిగలలేదు. ఈ ప్రాంతం నాయకులు , ప్రజా ప్రతినిధులు సొంత ప్రయోజనాలు చూసుకోవడం తప్ప నాంపల్లి ప్రాంత ప్రజలకు వరగ పెట్టింది ఏమి లేదు. ఏ ఒక్కరికి దళిత బంధు రాలేదు. బీసీ బందు నామమాత్రంగానే మిగిలిపోయింది. గృహ లక్ష్మీ పథకం గులాబీ కండువాలకు, ఇండ్లున్న వారికే మంజూరు చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నాంపల్లి మండల ప్రజా ప్రతినిధులారా కనీసం ఒక్కసారైనా ప్రజల కోసం మీ సమయాన్ని వెచ్చించి మీ హృదయాలపై చేయి వేసుకొని మీరు ఏమి చేస్తున్నారో మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి. మీ వ్యవహార శైలిపై మీకే నమ్మకం లేకుంటే ఎలాగా మళ్లీ ఓట్లు కావాలని ప్రజలను ఎలా అడుగుతారు.

# అంగన్వాడీలకు సిపిఐ మద్దతు

- సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం  - మునుగోడు మాజీ ఎమ్మెల్యే  ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి అక్టోబర్ 3 (మనం న్యూస్):** అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని చేపట్టిన సమ్మె మంగళవారానికి 23వ రోజుకు చేరుకుంది.ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు తమ పెండింగ్ బిల్లును విడుదల చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని చేపట్టిన సమ్మె కూడా 14వ రోజుకు చేరుకుంది. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు ఈ సమ్మె శిబిరాలను సందర్శించి అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉండి పూర్తి మద్దతు తెలియజేస్తుందన్నారు. ప్రజా ఉద్యమాల నుంచి ఆవిర్భవించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు ఉండవని నాడు కెసిఆర్ చెప్పారన్నారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేస్తామని కాంటాక్ట్ వ్యవస్థ లేకుండా చేస్తామని కెసిఆర్ ప్రజలకు మాటిచ్చారని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో కార్మికుల సమ్మెలతో ధర్నాలతో రాష్ట్రం అతలా కుతులమవుతుందన్నారు. తమ హక్కుల సాధన కోసం కార్మిక లోకం ఉద్యమ బాట చేపట్టాం న్నారు. రాష్ట్రంలో అంగన్వాడిలు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం పోరాటం చేసే సంఘాల తో చర్చలు జరపకుండ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవటం విచారకరమని అన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్చిన్నం చెయ్యాలనుకోవటం తగదు అని అన్నారు. . భద్రత లేని బ్రతుకులు చాలి చాలని వేతనము తో ఇంకా ఎన్ని ఏళ్ళు పనిచేయాలి అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజాచారి,జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, విద్యార్థి సంఘ నాయకుడు వట్టికోట శ్రీకాంత్, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షులు, వి రమాదేవి, సరిత, అంజలి, యాదమ్మ, శోభ, నిర్మల, రమణ, స్వరాజ్యం, వీణ, వెంకటమ్మ, పద్మ, భక్కమ్మ, విజయ, లక్ష్మి, అలివేలు, లలిత, కౌసల్య, యాదమ్మ, పద్మ, శారద, పుళ్ళమ్మ, విఘ్నేశ్వరి, జయమ్మ, వీణ, శోబారాని, రజిత, సులోచన తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన ఉప సర్పంచ్ కంచరకుంట్ల రవీందర్ రెడ్డి



**మునుగోడు అక్టోబర్ 03(మనం న్యూస్) :**మునుగోడు మండల కేంద్రంలోని కచలపురం గ్రామానికి చెందిన మా రెడ్డి భారతమ్మ కుటుంబానికి శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను ఉపసర్పంచ్ కంచరకుంట్ల రవీందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామ శాఖ అధ్యక్షులు కొండకింది రాంరెడ్డి, వార్డు సభ్యులు కందుల అశోక్, జంగా రమేష్, మారెడ్డి మహిపాల్ రెడ్డి, జిట్ట నవీన్, గురిజ శంకర్, గురీజ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి-రవి ముదిరాజ్ నిధుల నుండి మంజూరైన డ్రైనేజ్, సాగర్ వాటర్ పైపులైను పనులు ప్రారంభించిన సర్పంచ్ పల్లెబోయిన యాదయ్య



**మునుగోడు అక్టోబర్ 03(మనం న్యూస్) :** మునుగోడు మండలం పరిధిలోని గుండ్లోరిగూడెం గ్రామంలో మంగళవారం రోజున అండర్ డ్రైనేజ్, సాగర్ వాటర్ పైపులైను పనులను సర్పంచ్ పల్లెబోయిన యాదయ్య కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్మన్ %డ% మునుగోడు జడ్పిటిసి శ్రీమతి నారబోయిన స్వరూపరాణి రవి ముదిరాజ్ నిధులనుండి గడగోటి జ్యోతి ఇంటి నుండి బొల్లం చిన్న సత్తయ్య ఇంటి వరకు మంజూరు అయిన రూ 1,50,000/- విలువగల అండర్ డ్రైనేజ్ పైపు లైను పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీటీసి-2 ఈద నిర్మల శరత్ బాబు, %దీ=చా% పార్టీ మండల జాయింట్ సెక్రెటరీ జంగిలి నాగరాజు ,గ్రామ కార్యదర్శి సునీత, వార్డ్ సభ్యులు బొల్లం పుష్పలత, ఏఎన్ఎం సింగం వసుమతి, %దీ=చా% నాయకులు సింగం సీనయ్య, వర్రే అంజయ్య, విష్ణు, జంగిలి సత్తయ్య, జంగిలి యాదయ్య, పల్లేగోని పిచ్చయ్య,%దీ=చా% యువజన నాయకులు బొల్లం మహేష్, పల్లెగొని సైదులు, పోషగొని నర్సింహా, వర్కాల నర్సింహా, కాశమ్మ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మేకల వెంకట్ ఆర్థిక సాయం



**తిపురారం, అక్టోబర్ 3 మనం న్యూస్ :** తిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామంలో మేకల శ్యాంసుందర్ సర్పంచ్) కుమారుడు వెంకట్ ,మీసాల మల్లయ్య, కోడలు, మీసాల శ్రావణి కి ఆరోగ్యంపరంగా కామెర్లు, ప్లేట్లేట్స్ తక్కువ కావడం వలన హాస్పిటల్ లో ఉన్నారు అని వాళ్ల అమ్మ గారూ దోమల కవిత ద్వారా తెలుసుకుని హాస్పిటల్ కు వెళ్ళి వారి కూతురు మీసాల శ్రావణి ని పరామర్శించి, వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.

# దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 3, (మనం న్యూస్ )** :మండల కేంద్రంలోని ప్రజలకు విష జ్వరాలు టైఫాయిడ్, మలేరియా వ్యాధులువ్యాప్తి చెందాయని దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బ%శీ%దులకు గురిఅవుతున్నారు కాబట్టి అధికారులు, ప్రజా ప్రతినిధులు దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రెండవ వార్డు సభ్యులు దేవతల సైదులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో మంగళవారం నాడు పంచాయతీ కార్యదర్శి వాసుదేవ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామం లో జ్వరాలు విజృంభిస్తున్నాయని అన్నారు.వందలాది మంది ప్రజలు దోమకాటుతో జ్వరాల పడి ఆసుపత్రుల పాలయ్యారని అన్నారు .ఎక్కువగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ లక్షణాలతో మంచంపట్టిన వారే ఉన్నారని . దోమల వల్ల రోగాలు వ్యాపిస్తున్నా.. గ్రామం లో నివారణ చర్యలు తీసుకోవడంపై ప్రజా ప్రతినిధులు, అధికారులు శ్రద్ధచూపడం లేదని తెలిపారు. విష జ్వరాలు వ్యాప్తినబడిన ప్రజలు వేలకు వేలరూపాయలు ఖర్చు పెట్టి ప్రైవేటు ఆసుపత్రిలను ఆశ్రమిస్తే కొందరికి ఫలితం లేకుండా పోతున్నదని అన్నారు.ఈ దోమల వలన రక్త కణాలు పడిపోవడంతో లక్షల్లో ఖర్చు పెడుతున్నారని అన్నారు.కావున ఇప్పటి కైనా అధికారులు, ప్రజాప్రతి నిధులు చోరువ తీసుకోని ప్రతి వార్డుల్లో దోమల నివారణ పై చర్యలు చెపట్టాలని కోరినారు.ఈ కార్యక్రమం లో రంగయ్య బైరం, మధు ,దేవతల మహేష్, బైరాన్ రాములమ్మ, దోమకండి శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలి

**– ఇంటింటికి సంక్షేమ పథకాలను వివరించాలి**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 3 (మనం న్యూస్) :** యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తిరిగి వివరించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పెలిమెలి శ్రీధర్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలో ని మయూరి హోటల్లో మంగళవారం పట్టణ ముఖ్య కార్యకర్తలు, బూత్, వార్డు అధ్యక్షుల తతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, త్వరలోనే పట్టణంలోని 12వార్డులో వార్డుల సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వార్డులో ప్రభుత్వం నుంచి వచ్చిన పథకాలను వివరించడంతో పాటు, యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన అభివృద్ధిని వివరించనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ నుంచి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గొంగిడి సునితామహేందర్ రెడ్డి ని అధిక మెజార్టీని ఇచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శిలు పేరబోయిన సత్యనారాయణ, గడ్డం చంద్రం, శిఖ శ్రీను, దేవపూజ అశోక్, బరిగే జానీ, ఆవుల సాయి, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, అంకం నర్సింహ, కాంటేకార్ పవన్, అన్నందాసు సుజాత, కళ్లెం స్వాతి, ముక్కెర్ల అండాలు, బండ రామస్వామి, సుడుగు భాస్కర్ రెడ్డి, కొన్యాల నర్సింహరెడ్డి, గ్యాదపాక క్రాంతి, ముక్కెర్ల వీరేష్, వార్డు అధ్యక్షులు చిత్తర్ల బాలయ్య, ఆకుల బాల్ నర్సింహ, కరుణాకర్, శివరాత్రి నరేష్, బండి వాసు, ముక్కెర్ల శ్రీశైలం, మాటూరి వెంకటయ్య, గుండ్లపల్లి లింగం , ఎస్.కే దావూద్ తదితరులున్నారు.



## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా: రాష్ట్ర కనీస వేతనాల సలహా మండల అధ్యక్షుడు నారాయణ



**చింతపల్లి అక్టోబర్ 3( మనం న్యూస్):** కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల శాఖ మండల అధ్యక్షుడు పులిమామిడి నారాయణ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొడకోండ్ల రిజర్వాయర్ లో పనిచేస్తున్న కార్మికులు మంగళవారం హైదరాబాదులో ఆయనను కలిశా రు. కలిసిన వారిలో కోడిదూటి జంగయ్య, పాలకూర శ్రీను వహీద్ కాషగోని ఈదయ్యముద్దం జంగయ్య అలువాల జైపాల్ అక్కి బిక్షం మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**మోత్కూర్ :** మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన గొలుసుల అంతయ్య మృతి చెందడంతో. మంగళవారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఆదేశానుసారం అంతయ్య దహన సంస్కారాల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, వార్డు మెంబర్లు గణగాని యాదగిరి, ఎలుగు గంగ మల్లు, పార్టీ సీనియర్ నాయకులు పనస రాములు, గొలుసుల కిష్టయ్య , వల్లపు సత్తయ్య, ఎలుగు ఎల్లయ్య, ఎలుగు మచ్చ గిరి, రహీంపాష తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన: చెరుపల్లి

**చిట్యాల, అక్టోబర్ 03(మనం న్యూస్):** చిట్యాల మండలం నేరేడ గ్రామంలో నివాసం ఉంటున్న పగిళ్ల దశరథ కుమారుడు పగిళ్ల వినోద్ అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది.మంగళవారం నాడు మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు వినోద్ కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాలు అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది. అలాగే అనారోగ్యంతో కొద్దిరోజులుగా ఇబ్బంది పడుతున్న ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పెండోట అమ్మాయమ్మ విమర్శించడం జరిగింది.ను ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కందగట్ల గణేష్,చేన్నోజు పాండు,పెండోట శంకరాచారి,ఐతరాజు బిక్షం ఐతరాజు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరలను పంపిణీ



**త్రిపురారం, అక్టోబర్ 3 మనం న్యూస్:** త్రిపురారం మండల ఎంపిడివో కార్యాలయంలో త్రిపురారం మండల గ్రామ పంచాయతీలకు బ్రతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డిలి ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బంధు కమిటీ సభ్యులుగా అనుముల శ్రీనివాస్ రెడ్డి



**త్రిపురారం, అక్టోబర్ 3 మనం న్యూస్ :** త్రిపురారం మండలం మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియమించబడిన జిల్లా రైతు బంధు కమిటీ సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి: భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు



**చింతపల్లి, అక్టోబర్ 3(మనం న్యూస్):** ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు ఎద్దేవా చేశారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో భాజపా మండల ఉపాధ్యక్షుడు నూతనంగా నియమించారు. ఉపాధ్యక్షుడిగా కుందేళ్ళ చెన్న కేశవ్ యాదవ్ కు భాజపా మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ నేతృత్వంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవస్ యోజన మండల ఇంచార్జ్ మహేష్,,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, బీజేవై ఎం అసెంబ్లీ కో కనివినర్ గోడ్డటి మధు,రమణ,జక్కుల రమేష్,రాపర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**దా వ ం ర చ ర్ల సెప్టెంబర్ 3 (మనం న్యూస్ ):** దా వ ం ర చ ర్ల మండలం నర్సాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమక్షంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా సపవట్ హట్య నాయక్ , అధ్యక్షుడిగా ఇస్లావత్ శివ నాయక్ ఎన్నుకోవడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో రాష్టంలో కేంద్రంలో అధికారం లో రావడానికి కృషి చేయాలని , అందరూ ఐకమత్యంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆకారపు గోపాల్ , వసంత్, ఖాదర్, సద్దాం, శివ చరణ్ , మలోతు శివ నాయక్, డిజె శివ, రతన్ సింగ్ పాల్గొన్నారు

# మోత్కూర్ ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

– మోత్కూర్ తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేస్తున్న సిపిఎం నాయకులు



**మనం మోత్కూర్ :** వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కేంద్రంగా,పంచాయతీ సమితిగా,పాత తాలూకా,సబ్ డివిజనుగా చారిత్రక రాజకీయ నేపథ్యం కలిగిన మోత్కూరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం మోత్కూరు తహసిల్దారు కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బొల్లు యాదగిరి మాట్లాడుతూ మోత్కూరు ఆత్మకూరు ఎం గుండాల అడ్డగూడూరు మండలాలకు తోపాటు ఇతర ప్రాంతాలను కలిపి రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని అన్నారు 2011 నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మోత్కూరు ప్రాంతం విద్య వైద్యం రోడ్లు రవాణా సౌకర్యాలు సాగునీటి వనరులు అభివృద్ధిలో వెనకబాటుకు గురవుతుందని విమర్శించారు మోత్కూరును రెవిన్యూ డివిజన్ చేయడం వల్ల పరిపాలన వికేంద్రీకరణ జరిగి ప్రభుత్వ ఫలాలు ప్రజలకు సత్వరమే అందే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు ఈ ప్రాంత ప్రజలందరూ మోత్కూర్ రెవిన్యూ డివిజన్ కావాలని కోరుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మోత్కూరు గుండాల అడ్డగూడూరు మండలాల కార్యదర్శులు గుండు వెంకట నర్సు మద్దెపురం రాజు బుర్రు అనిల్ కుమార్ జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ మోత్కూర్ టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ చంద్రయ్య రమేష్ నరసింహ మరికొందరు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

**చింతలపాలెం మండలం అక్టోబర్ 3 (మనం న్యూస్):** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం తొమ్మిది సంవత్సరాలుగా గ్రామాలు అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందాయి.ఇంటింటికి సురక్షితమైన తాగు నీరుప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది. రైతులకు 24గంటల నాణ్యమైన కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది.హుజూర్ నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని హుజూర్ నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. చింతల పాలెం మండలం, నెమలిపురి గ్రామంలో చింతల ప్రాజెక్ట్ కాలనీలో 10 లక్షల రూపాయలతో నిర్మాణ పనులకు భూమి చేశారు.10 లక్షల రూపాయలతో నిధులతో 10 కరెంటు స్తంభాలు, 1 ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. మరియు ఆ తర్వాత మల్కాపురం గ్రామంలో పెరుగు సుబ్బారావు సర్పంచ్, మల్కాపురం ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్ క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే గారికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.తదనంతరం..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ మన తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో



విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.రైతు బంధు, రైతు బీమా పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం తో వ్యక్తి మృతి

– డ్రైవర్ నిర్లక్ష్యం తో వ్యక్తి మృతి చెందిన ఘటన

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 3, (మనం న్యూస్ ) :** నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి గ్రామశివారులో చోటు చేసుకున్నది.పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నాడు మధ్యాహ్నం 2.20 గంటల ప్రాంతంలోఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు . మృతుడు గంజానబోయినశ్రీను %ూ/ూ% రాములు వయస్సు 50 సంవత్సరాలు అతని భార్య గంజనబోయిన కోటేశ్వరితో కలిసి రోజు వారి పనుల నిమిత్తం నాపరాయి క్వారీ పనులు ముగించుకొని బాల్నేపల్లిగ్రామం నుండి అడవిదేవులపల్లి గ్రామానికి హొండా మోటార్ సైకిల్ పై తిరుగు ప్రయాణం అయ్యారు.మృతుడు అడవిదేవులపల్లి గ్రామపొలిమేరకు చేరుకున్నాడు. అదే సమయంలో %ూా 39 ఖ% 4767 నెంబరు గల టిప్పర్ లారీ మట్టితో లోడ్ చేసుకొని డ్రైవర్ నిర్లక్ష్యంగా వెనుకకు తీసుస్తుండగా మరణించిన వ్యక్తి యొక్క మోటారు సైకిల్పైకి దూసుకెళ్లింది. దీంతో ద్విచక్రవాహనాన్ని ఢీకొని తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో మృతుడి భార్య కోటేశ్వరి ఎలాంటి గాయాలు కాకుండా ప్రాణాలతో బయటపడింది. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ మేరకు అడవిదేవులపల్లి ఎస్. ఐ హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు




# దుర్గామాత ఆలయానికి రూ.1.50 లక్షల విరాళం అందజేసిన జడ్పీటీసీ ప్రణీతాపింగల్ రెడ్డి



**బీబీనగర్: సెప్టెంబర్3, (మనం న్యూస్) :** మండలంలోని మాధారం తండాలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి తన వంతు సహాయంగా రూ.1.50లక్షలు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందడి అలివేలు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బానోతు లింగా నాయక్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతి (ఐఆర్) 20% ఇవ్వాలి

–జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్



**నల్గొండ , అక్టోబర్ 3 ( మనం న్యూస్ )** :రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం మధ్యంతర భృతి( ఐఆర్ )ప్రకటించడం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని, కనీసం 20% వెంటనే ప్రకటించాలని ఇంత తక్కువ ఐఆర్ ప్రకటించడం ఉద్యోగ, ఉపాధ్యాయులను అవమానపరచడ %శీ% అనీ జిల్లా అధ్యక్షుడు ఇరుగు శ్రీరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి బిక్షపతి అన్నారు. కనీసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను సంప్రదించకుండా ఏకపక్షంగా (ఐఆర్ )ప్రకటించడం శోచనీయమన్నారు.(ఐఆర్) డిఏ మాదిరిగా ఇవ్వడం సరికాదన్నారు .పెండింగ్ లో ఉన్న మూడు డిఎల వెంటనే ఇవ్వాలన్నారు. ఉద్యోగుల అండగా ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటూ ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పునరాలోచించి 20 శాతం మూడు డీఏల ను పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, విజయకుమార్, చక్రధర్ ,దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి లతాకుమారి, తులసి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రాక



**మనంమోత్కూర్ :** తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నేడు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ పోరాట ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ చేసి అనంతరం మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో సీసీ రోడ్ల ప్రారంభించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన కురుమ సంఘం కమ్యూనిటీ హాల్. వడ్డెర కమ్యూనిటీ భవన హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసున్నారని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ మంగళవారం విలేకరులకు తెలియజేశారు సందర్భంగా నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా చేగూరి బాలు నియామకం



**వలిగొండ, అక్టోబర్ 3 (మనం న్యూస్):** యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన చేగూరి బాలు నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్ వేలిమినేటి సురేష్, అసెంబ్లీ అధ్యక్షులు అవైస్ చిస్తీలు అందచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 500 గడపలను పూర్తి చేసినందుకు ప్రతిఫలంగా పదవిని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# గుండ్లపల్లి స్మశాన వాటిక ఆధునీకరణకు గ్రామ ప్రజల సమావేశం



**యాదగిరిగుట్ట , అక్టోబర్ 3 (మనం న్యూస్):** గుండ్లపల్లి మెయిన్ రోడ్ పక్కన గల స్మశాన వాటిక ఆధునీకరణకు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మంగళవారం సమావేశమైనారు . కొత్త గుండ్లపల్లి గ్రామంలో గత కొద్ది సంవత్సరాలుగా స్మశాన వాటిక వాగు ప్రక్కన ఉండడంతో గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటికలో దహనం చేసేందుకు గోరీలు కట్టేందుకు స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ తరుణంలో గ్రామ ప్రజలు నాయకులు అందరూ సమావేశమై స్మశాన వాటిక ఆధునీకరణతో పాటు వాగును కూడా చదును చేయాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఉన్న గతంలో స్మశానవాటికలో ఉన్న గోరీలను తొలగించి ఇకపైన స్మశానవాటికలో దహన సంస్కారాలు మాత్రమే చేయాలని గోరీలను నిర్మించవద్దని గ్రామ ప్రజలు తీర్మానం చేశారు. రేపు భవిష్యత్తు లో కూడా ఎవరు చనిపోయిన సమాధులు ( గోరి) నిర్మాణాలు స్మశానవాటికలో చేయవద్దు అని తీర్మానించినారు.తొలగించిన గోరిల జ్ఞాపకార్థం వారి యొక్క పేర్లను , వారి మరణ తేదీ లను శిలాఫలకం వ్రాసి ఒక గోడ నిర్మాణం చేసి అక్కడ అతికించడం జరుగుతుందని నారు ఇవన్నీటికి యాదగిరిగుట్ట మునిసిపల్ ఖర్చు లతో చేయనున్నట్లు తెలిపారు. మునిసిపల్ చైర్మన్ ఎరుకల సుధ హేమేంధర్ గౌడ్ స్మశాన వాటికను పరిశీలించారు తదనంతరం ఆమె మాట్లాడుతూ ఇంకా కొన్ని నిర్మాణాల ను దాతల సహాయంతో పాటు (వైకుంఠ దామాలు) ప్రభుత్వ నిధులతో దింపుడు గల్లం లు (2) మరియు పిట్టకు పెట్టనీకి (2)నిర్మాణాలు పూర్తి చేయవలసి వున్నది మరియు నల్లాలు, నీటి వసతి మరియు లైటింగ్ ఏర్పాటు చేపిస్తమన్నరు. స్మశాన వాటిక సుందరంగా తీర్చిదిద్దల్సిన అవసరం ఉన్నది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు ముక్కర్ల మల్లేష్ యాదవ్,పేరబోయిన పెంటేయ్య, సుధాగాని పెద్ద రాజాలు, ఆరే యాదగిరి,కిసరి భాలరాజ్ గౌడ్,దీకొండ జోగయ్య,సుడుగు శ్రీనివాస్ రెడ్డి, ఆలేటి యాదగిరి,సిలవేరు బాల్ నరసయ్య,పల్లెపాటి నరసింహ, పబ్బుల నరసింహ, దుశెట్టి హరిశంకర్ గౌడ్, గంధమల్ల ఉపేందర్ గౌడ్,అరే లక్ష్మయ్య,గోపాల్ గౌడ్, బందారపు బిక్షపతి,గుండు రమేష్, పెలిమెల్లి చిన్న వెంకటేష్,గుండ్లపల్లి నరసింహ, బొజ్జ శీను, సాంబేష్, కృష్ణ . ఆలేటి కృష్ణ , గుడ్లపల్లి భాంగారి,సుర్పంగా ఐలయ్య, పేరబోయిన బంగారి, మహేందర్, పైళ్ళ సత్యనారాయణ,వెలిశాల కృష్ణమచారి,ఆరే వెంకటేష్, ముక్కెర్ల వెంకటేష్, బందారపు ఐలయ్య,,స్వర్గం నరేష్,ఆరె కనకరాజు,బండి అనిల్ పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ మున్సిపల్ కార్మికులు



**చిట్యాల, అక్టోబర్ 03(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపల్ కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి సిఐటియు నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం వస్తే. కాంట్రాక్ట్ .ఔట్సోర్సింగ్. ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేస్తామని తెలంగాణ ఉద్యమంలో సబ్బండ ఉద్యోగ కార్మికులను ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిస్తే. ఎంప్లాయిస్ కార్మికులంతా మన రాష్ట్రం మనకు వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఉద్యమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యమై తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములై తెలంగాణను సాధించుకున్న తర్వాత కార్మికులకు కనీస వేతనం పర్మినెంట్ చేయడం కోసం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.అసెంబ్లీల, పార్లమెంట్లో,రాజ్యసభలో, శాసనమండలిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమకు వేతనాలు సరిపోవట్లేదని లక్షల రూపాయలు పెంచుకున్నారని. పేదలు దళితులు ఎస్సీలు, ఎస్టీలు బీసీలు పేద ఓసీలు సంవత్సరాల తరబడి పనిచేస్తున్న పెరిగిన ధరల ప్రకారం గా కనీస వేతనాన్ని ఇవ్వకుండా, కుటుంబాలు అర్ధ ఆకలితో అలమటిస్తున్న విషయం ఈ పాలకులకు తెలిసిన ఈ కార్మికుల పట్ల కనికరం లేదని, ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి తద్వారా సమస్యలను పరిష్కారం చేసుకోవాలని ఉద్యమాల ద్వారానే జీవితాలు బాగుపడతాయి తప్ప పాలకుల దయాదాక్షణలమీద జీవితాలు మార్పు జరగదని అన్నారు.ప్రభుత్వం దిగిరాని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సన్నద్ధం కావాలని కార్మికుల యొక్క శక్తి పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కావాలని కార్మికులంతా ముక్కకంఠంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి రుద్రవరం నరసింహ. పాల లక్ష్మయ్య. బాకీ అండాలు. ముత్తయ్య. మనమ్మ. మేడి శోభ. లావణ్య. జ్యోతి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ విడుదల చేయాలి



**వలిగొండ, అక్టోబర్ 3 (మనం న్యూస్):** విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 6000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాస్తారోకోలో ముఖ్య అతిథులుగా బీఎస్పీ పార్టీ మండల ప్రెసిడెంట్ మేడి సంతోష్ కుమార్ మరియు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజులు ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తుంది అన్నారు. స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది. ఈ ప్రభుత్వం,తెలంగాణ కోసం 1400 మంది విద్యార్థులు అమరులై కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్యార్థులు బిచ్చం ఎత్తుకునే పరిస్థితి తయారయింది అని, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో కేజీ టు పీజీ ఉచిత విద్య నిరుద్యోగులకు రూ.3,000 నిరుద్యోగ భృతి అని ఓట్లు వేయించుకొని గెలిసాక అవన్నీటిని తుంగలో తొక్కి, సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎ త్తి న ట ్ల గా వ్యవహరిస్తుందని, ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం మాయం చేసి రాజకీయంగా ఆర్థికంగా విద్యా వైద్య పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేసింది ప్రభుత్వం. ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని, పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలని, నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలని, కేజీ టు పీజీ ఉచితవిద్య అమలు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ ని వేయాలని జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దహనాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఎస్పీ మండల్ మహిళా అధ్యక్షురాలు కక్కరేని శిరీష, గట్టు రమేష్, బందెల అనిత, మేడి నరేష్, మాదం లింగస్వామి, సిరిపురం కర్రేమహేష్, నరసింహ యాదవ్, భాస్కర్, రమాదేవి, ఉదయ్ శ్రీ, కృష్ణవేణి, ప్రత్యూష, వంశీ, మనిత తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు ఐక్యమత్యంగా కలిసి మెలిసి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



**మనం మోత్కూర్ :** ఉమ్మడి మోత్కూరు మండల అఖిలభారత యాదవ మహాసభ సమావేశం మోత్కూరు మండల కేంద్రంలో జరిగింది . ఈ సమావేశం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ శ్రీను యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యనారాయణ యాదవ్ గుండెబోయిన అయోధ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్క యాదవులు ఐక్యమత్యంగా కలిసిమెలిసి కొనసాగాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రాజకీయ పార్టీ కూడా చట్టసభల్లో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజులలో కోకాపేటలోని యాదవ భవనం గతంలో సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. దాదాపు అది పూర్తి కావచ్చిందని తెలిపారు. తద్వారా తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు ఆశ్రయం పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు దుర్గయ్య యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు ఆనంద్ యాదవ్, యూత్ అధ్యక్షులు ముక్కెర సతీష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మంటిపల్లి సతీష్ యాదవ్, పాక సింహాద్రి, పురుగుల వెంకన్న యాదవ్, పురుగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.. తదనంతరం మోత్కూరు మండల మరియు టౌన్ అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది..

## ఆటపాటలకు వన్నెతెచ్చిన గురువు అస్తమయం



**గుండాల:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో1973 నుండి 87 వరకు పి ఈ టి గా విధులు నిర్వహించిన అన్నపూర్ణపు రామచంద్రయ్య మంగళవారం రోజున తన సొంత గ్రామమైన సూర్యాపేటలో మృతి మృతి చెందాడు ఈ సందర్భంగా అతని శిష్యులు మండల కేంద్రంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ రామచ ంద్రయ్య సారు పి ఈ టి గా పాఠశాలలో విధులు నిర్వహించిన కాలంలో విద్యార్థులకు వాలీబాల్ కబడ్డీ కోకో రింగ్ బాల్ మొదలగు క్రీడలను నేర్పించి వారిలోని నైపుణ్యాన్ని జిల్లా రాష్ట్రాల స్థాయికి మెరుగుపరిచి ఎన్నో గెలుపులతో పాఠశాలకు అవార్డులను అందించిన ఘనత అతనికి దక్కుతుందని అన్నారు అతని శిష్యులు క్రీడ కోటలో ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగాలు పొంది స్థిరపడ్డారని తెలిపారు గుండాల ప్రభుత్వ పాఠశాలను క్రీడలలో జిల్లా రాష్ట్రస్థాయికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి రామచంద్రయ్య పిటి సారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి షర్ఫుద్దీన్ చిందం ప్రకాష్ సిరాజుద్దీన్ ఉమ్మడి దశరథ సుదగాని రామచంద్రు బాలలింగం మైస రమేష్ పల్లెర్ల యాదగిరి పాల్గొన్నారు

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**మాలపల్లి అక్టోబర్ 3 (మనం ప్రతినిధి):** మాడుగులపల్లి మండలం సీత్యా తండా గ్రామానికి చెందిన రామావత్. సైదా నాయక్ (30) పురుగుల మందు తాగి మృతి చెందిన్నాడు. మాడ్గులపల్లి %ా×% నరేష్ తెలిపిన వివరాల ప్రకారం సీత్యా తండా గ్రామానికి చెందిన రామావత్. సైదా (30) కు ఇద్దరు కూతుళ్లు, ఒక్క కొడుకు సంతానం కలరు, ఆర్థిక ఇబ్బందులతో తరుచు భార్య, భర్త లా మధ్య గొడవలు అవుతుండగా, తీర్వ మనస్పతానికి గురి అయి సోమవారం ఇంట్లో పొలానికి ఉపయోగించే పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం మిర్యాలగూడ గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లాగ మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు, భార్య రామావత్. బుజ్జి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

6 మనం
Follow : @Manamnews
బుధవారం | నల్లగొండ
4 | 10 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ

# ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం.. ఎమ్మెల్యే భాస్కర్ రావు



**వేములపల్లి అక్టోబర్ 3( మనం న్యూస్ ):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మరో మారు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు బాటలు వేస్తున్నాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మంగళవారం మండల వ్యాప్తంగా రూ6 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేములపల్లిలో 1 కోటి రూపాయలతో నూతన రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరంశెట్టిపాలెంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, గౌరు గురువయ్య లింగమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు గౌరు వెంకటేశ్వర్లు, గౌరు రమేష్, గౌరు శ్రీనివాస్ రూ 12 లక్షలతో నిర్మించిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సల్కునూరు, కామేపల్లి గ్రామాల్లో చెక్ డ్యాములను ప్రారంభించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సీఎం కేసీఆర్ గడపగడపకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తు ని అందించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉంచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం దే అన్నారు. వ్యవసాయ రంగాన్ని ముందు వరుసలో ఉంచేందుకు పంట పెట్టుబడి సాయం కింద రైతుబంధు, రైతు బీమా పథకాన్ని తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఏ ఒక్కరూ ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు దళిత బంధు, బీసీ బందు వంటి పథకాలను ప్రవేశపెట్టడంతో ఆసరా పింఛన్లను, వికలాంగులకు 4వేలరూపాయలు ఇస్తున్నారన్నారు. నేడు కొన్ని పార్టీలు గ్యారెంటీ, వారంటీ వంటి పథకాల పేరుతో గ్రామాల్లోకి వచ్చే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు.సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలంటే మరో మారు బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వేములపల్లి, మొల్కపట్నం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే భాస్కరరావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జడ్పిటిసి ఇరుగు మంగమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం నాయకులు యాదగిరి రెడ్డి, సర్పంచులు చిర్ర మల్లయ్య యాదవ్,అనిరెడ్డి నాగలక్ష్మి,మజ్జిగపు పద్మ, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, అంకెపాక రాజు, ఎంపీటీసీలు నంద్యాల శ్రీరామ్ రెడ్డి, గడ్డం రాములమ్మ, పిఎసిఎస్ చైర్మన్ గడ్డంస్వారదర్ రెడ్డి, జెర్రిపోతుల రాములు గౌడ్,నక్క శేఖర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కట్ట మల్లేష్ గౌడ్, నాగవల్లి శంకర్, అమరారపు తిరుమలేష్, లేదా జాన్సన్, పుట్టల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, అక్టోబర్03(మనం న్యూస్ ):** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా నార్కట్ పల్లి మండల కేంద్రంలోని పలు గ్రామాలకు చెందిన 500 మంది లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. అనంతరం బతుకమ్మ చీరలను మరియు మండలంలోని అన్ని గ్రామా పంచాయతీ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ ను పంపిణి చేశారు.

# ఆలేరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

**- కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.. - టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య**



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 3 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బద్దు తండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి.టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిఅరెస్ ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరారు.ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరరంం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ రమేష్ నాయక్,గ్రామ సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు దీవుల నాయక్,టీఆర్ఎస్ నాయకుడు హనుమత్ ,టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,దేవేందర్, సురేందర్, మురళి, రమేష్, కృష్ణ, గణేష్, సురేష్, నరేష్, శ్రీను, శ్రీకాంత్, పాండు, హనుమంతు, రాధాకృష్ణ, సుమన్, రాజేష్, మహిపాల్ ,శ్రీహరి, రాజ్, కుమార్, లింగ శంకర్, రమేష్, మురళి, సురేష్, బాలకృష్ణ, వినోద్, కుమార్, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సొన్నయిల రఘు, ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ నాయక్, బద్దుదండ గ్రామ శాఖ అధ్యక్షులు, హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు

# గోలిగూడెం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేత



**వలిగొండ, అక్టోబర్ 3 (మనం న్యూస్):** పులిగిల్ల గ్రామ పంచాయతీలో మధిర గ్రామంగా ఉన్న గోలిగూడెంను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ అఖిలపక్ష నాయకులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు హైదరాబాదులో మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పులిగిల్ల గ్రామంలో మధిర గ్రామంలో గోలిగూడెం ఉండడం జరిగిందని దీనివల్ల గ్రామంలో ఉన్న సుమారు 100 కుటుంబాలు రేషన్ కోసం గానీ మరియు పెన్షన్ల కోసం గాని ఇతర అవసరాల కోసం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పులిగిల్లకు పోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గోలిగూడెం గ్రామానికి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని వెంటనే ప్రభుత్వం ఆలోచించి నూతన గ్రామ పంచాయతీగా గ్రామపంచాయతీ ఎన్నికల వరకు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొంత తిరుమల్ రెడ్డి, గ్రామ అఖిలపక్ష నాయకులు కొలను వెంకట్ రెడ్డి, కొంతం ప్రభాకర్ రెడ్డి, కందాడి అంనతరెడ్డి, కంచి రాములు, కంచి యాదయ్య,కంచి శ్రీధర్, పన్నాల రాంరెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పిన్నింటి మహేందర్ రెడ్డి, మన్నెం ప్రకాష్ రెడ్డి, తుమ్మల నర్సింహ రెడ్డి, బల్గురి మహేందర్ రెడ్డి, మన్నెం జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లు పేదింటి పిల్లలకు వరం లాంటివి

**- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**




**నల్గొండ - అక్టోబర్ 3 ( మనం న్యూస్ ) :** నల్గొండ శాసనసభ్యులు కంచల భూపాల్ రెడ్డి తమ వీటి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో.... 363 మందికి..3,63,42,108/- రూపాయల విలువచేసే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు.అదేవిధంగా,393 మందికి.58 %+ూ% ప్రకారం.. ఇండ్ల పట్టాలను లబ్ది దారులకు అందజేశారు.ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.... కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు వారు తమకు ఏమి కావాలని అడగకపోయినా వారి అవసరాలు తెలుసుకొని... అనేక పథకాల ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు.ముఖ్యంగా మహిళలకు సంబంధించి... ఆడపిల్లలను అమ్ముకునే పరిస్థితి పోవాలని వారికి ఒక మేనమామలా... వారి వివాహ సమయంలో 1,00,116/- రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారని అంతేకాకుండా... బిడ్డ కడుపులో పడ్డ దగ్గర నుంచి పండగ నుండి.... కొడుకు పోసుకునే అంతవరకు వారి ఆలనా పాలన ప్రభుత్వమే చూస్తు ందని... అంగన్వాడిల ద్వారా పౌష్టికాహారం, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు, కెసిఆర్ కిట్టు 13000 రూపాయలు ఆర్థిక సహాయం, ప్రభుత్వ వాహనంలో వారిని ఇంటి దాకా సురక్షితంగా పంపే ఏర్పాటు చేశారని., గతంలో ఏ ముఖ్యమంత్రి ఏ ప్రధాని కూడా మహిళల కోసం ఇలాంటి ఆలోచన చేయలేదని... అందుకే కేసిఆర్ నాయకత్వాన్ని మళ్లీ బలపరచాలని కోరారు.... నిరుపేదలు... ప్రభుత్వ స్థలాలలో ఇల్లు కట్టుకున్న వారికి,ఇళ్ల పట్టాలిచ్చే కార్యక్రమం ద్వారా కేసిఆర్ వారికి.తో సహాయం చేశారని,ఇప్పటిదాకా ఇంటికి, ఎ టువంటి ఆధారం లేకుండ... వచ్చి ఖాళీ చేయమంటారో అని భయపడ్డారని... ప్రభుత్వ భూమిలో వారు కట్టుకున్న ఇంటికి.. హక్కు కలిగే కలిగించే విధంగా 58 జీవో ద్వారా.. పట్టాలిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్,అబ్బగోని రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కనగల్ ఎంపీపీ కరీం పాషా, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు సర్పంచులు ... పార్టీ నాయకులు... అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ




**నల్లగొండ అక్టోబర్ 3 (మనం న్యూస్ ) :** పట్టణానికి చెందిన శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని బోయవాడ సమీపంలో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల స్కూల్ విద్యార్థులకు నోటుబుక్స్ పిల్లలు పంపిణీ చేశారు.ట్రస్ట్ ఇన్చార్జి సువర్ణ, స్పెషల్ ఆఫీసర్ ఎండి హమీదోద్దీన్, సిబ్బంది జానకి రామ్, జయపాల్ రెడ్డి, ఎండి అజీమ్, నాగేశ్వరరావు, జ్యోతి, జయశ్రీ, చంద్రిక, శారద, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హతవిధి...... ఇదేం చోద్యం.....?

(మొదటిపేజీ తరువాయి)

.. అనుమానలకు తావిస్తుంది. ఈ పథకం కింద అబ్ధిదారుల ఎంపికలో సిబ్బంది అనుసరించిన విధానం ఎవరికి అంతుపట్టనిదిగా మారింది...... ఈ పథకం కోసం ఎంపిక చేసిన లబ్ధిదారులలో అనేక మంది అనుర్హులకు అవకాశం కల్పించడంచూసి..... పట్టణ ప్రజలు నవ్వుకుంటున్నారు...... అంతేకాకుండా సంబంధిత వార్డు కౌన్సిలర్‌లు ప్రజా ప్రతినిధులను స్థానిక ప్రజలు నిలదిస్తున్న పరిస్థితి జిల్లా కేంద్రంలో అనేక ప్రాం తాలలో కళ్లకు కట్టిన ట్లుగా కనిపిస్తుండటం గమనార్హం...... విషయంలోకి వెళితే జిల్లా కేంద్రంలో కేసారం, ఇందిరమ్మకాలనీ మూడవ విడుత లో ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు గాను మూడు చోట్ల నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు మొత్తం 804 లబ్ధిదారులను ఎంపిక చేసి ఇవ్వడం జరిగింది...... ఇక్కడే అసలు కథ మొదలైంది...... తమ సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు 7002 మంది ధరఖాస్తులు చేసుకోగా వీటిలో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి 2529 మంది అర్హులుగా గుర్తించారు. దీంతో ప్రభుత్వం నిర్మించిన 804 రెండుపడకల గదులను కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆధ్వర్యంలో డ్రా పద్ధతిలో అర్హులను ఎంపిక చేశారు..... విషయమేటింటే అధికారులు గుర్తించిన వారిలో కొందరు అనర్హులు ఉన్నట్లు తెలుస్తుంది....... దీనికి సంబంధించి ఆయా వార్డులలో స్వంత నివాసాలు ఉండికూడా ప్రభుత్వం కేటాయించిన రెండు పడకల గదులను దక్కించుకోవడంతో, ఇక్కడ క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు ఏ ప్రాతిపాధికన వారిని ఎంపిక చేశారో అర్థం కావడంలేదు.... కొంతమంది స్థానికులు మాత్రం అధికారులు తమ చేతివాటానికి పని చెప్పి వారికి నచ్చిన వారినిలబ్ధిదారుల జాబితాలో చేర్చడం జరిగిందని, ఆ ప్రాంత వాసులు దుమ్మెత్తిపో స్తున్నారు. పట్టణంలోని ఓ ప్రధాన కూడలిలో స్వంత దుకాణ షెటర్ కలిగి ఉండి ఆర్థికంగా ఉన్న వారికి అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది....... ప్రభుత్వం అసలైన నిరుపేదలకు దక్కాల్సిన డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించాలని సూచిస్తుంటే దీనికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరు నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు అన్నచంగా తయారైంది....... గతంలో మొదటి విడుతగా ఇచ్చిన రెండు పడకల గదుల కేటాయింపులో కూడా ఇదే తరహా అనర్హులకు లబ్ధి చేకూరిందని విమర్శలు రావడంతో అప్పటి కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని వేసి పూర్తిస్థాయిలో నివేధిక తెప్పించుకున్న సందర్భంలేకపోలేదు..... దీంతో అర్హుల నిజమైన జాబితాను గుర్తించి ఇండ్లను పంపిణి చేయడం జరిగింది...... ఇప్పు డు కూడా అదే తరహ ఆరోపణలు పలు వార్డు లలో జనం నుండి బహిరంగంగానే వినిపిస్తుం డటంతో లబ్ధిదారుల ఎంపిక విషయంలో మరోమారు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కమిటీ వేసి నిజమైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించే రెండు పడకల గదులు అందేలా చూడాలని ఉన్నతాధికారులతో పాటు పాలక ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

## విదేశాలలో ఉద్యోగమేళాః మాధవరెడ్డి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 03 మనం న్యూస్ః** ఈ నెల 6వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాలయంలో యూఎస్ఎ, కెనడా, జాపాన్, ఆస్ట్రేలియా ఉద్యోగం చేయుటకు అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎస్ మాధవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అర్హతలు బిఎస్సీ నర్సింగ్ వయస్సు 35 సం., డిప్లోమాలోని వెల్డర్, మెకానికల్, ఫ్లేయర్, ఫ్యాబ్రికేటర్, ఎలక్ట్రీకల్,ఇన్స్ట్రుమెంటేషన్, వయస్సు 25 నుండి 40 వరకు, బిఈ, బి టెక్ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్, స్కెఫోల్డింగ్, స్ట్రక్టరల్ హెచ్‌విఎసి డిజైన్, ఎలక్ట్రీకల్ ఇంజనీర్ 48 సం., ఐటిఐ ఫిట్టర్ అసిస్టెంట్ మెషిన్ ఆపరేటర్ వయసు 30 సం. వరకు ఉండి, ఉద్యోగం చేయాలనే ఆసక్తి ఉన్నవారు 6వ తేదీ ఉదయం 10:30 గం.లకు కార్యాలయానికి రావాలని తెలిపారు.

## పేటలో నాపై పోటి చేసి గెలిచే దమ్ముందాః పటేల్

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 03 మనం న్యూస్ః** సూర్యాపేట నియోజకవర్గంలో ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కాదు దమ్ముంటే నాపై పోటి చేసి మంత్రి జగదీష్‌రెడ్డి గెలవాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సవాలు విసిరారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన ప్రగతి నివేదన సభలో మొక్కుబడిగా కొందరికే ఇచ్చిన దళిత బంధు చెక్కులు ఇవ్వడం కాదని నియోజకవర్గంలోని అర్హులైన దళితులకు ఇవ్వాలని అన్నారు. ఎన్నికల కోసం తాత్కాలిక తాయిలాలు ఇచ్చి పెయిడ్ ఆర్టికల్స్, పెయిడ్ స్టేట్ మెంట్‌లు రాయించుకోవడం కాదని, క్షేత్రస్థాయిలో అర్హులందరికి న్యాయం చేయాలని అన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో గెలిచిన మంత్రి జగదీష్‌రెడ్డికి ఈసారి డిపాజిట్ కూడా దక్కదన్నారు. స్వరాష్ట్ర సాధనలో మంత్రి పదవిని సైతం తృణపాయంగా భావించి నిరాహారాదీక్ష



చేపట్టిన ఎంపి వెంకట్‌రెడ్డి విమర్శించే స్థాయి మంత్రి కేటిఆర్‌కు లేదన్నారు. మచ్చలేని నాయకుడు రేవంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలను విమర్శిస్తే బిఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరగనీయం ఖబర్ధార్ అని అన్నారు. వేల కోట్లతో సూర్యాపేటను అభివృద్ధి చేసినట్లు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి చుట్టు తిరిగే నాయకులే ఆయనకు ఓట్లు వేసే పరిస్థితిలేదని ఎద్దేవా చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..!

**- 2.25 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన - ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు**



**మిర్యాలగూడ అక్టోబర్ 03 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహకారంతో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు అన్నారు. మంగళవారం వేములపల్లి మండలంలోని కామేపల్లి, రావులపెంట, మొల్కపట్నం గ్రామాల పరిధిలో 2.25 కోట్లతో చేపట్టనున్న బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకు, అదే విధంగా వేములపల్లి మండలం గోగువారిగూడెం వరకు మూడు కిలోమీటర్లు రోడ్డు, వంతెన, ముల్కపట్నం నుంచి ఇస్కబాయిగూడెం వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డు వర్క్స్ స్థానిక నేతలతో కలిసి శంకుస్థాపన చేసింద్రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పనులను క్వాలిటీగా ఇన్టైంలో కంప్లీట్ చేయాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా వేములపల్లి మండలం సల్కునూరు పాలేరు వాగుపై రూ. 7.45 కోట్లతో నిర్మించిన రెండు చెక్ డ్యాంలను ప్రారంభించారు. మొల్కపట్నం, వేములపల్లి మండల కేంద్రాల నుంచి పలు పార్టీల నుంచి బీఆర్ఎస్ లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వేములపల్లి మండలం శెట్టిపాలెం నూతనంగా నిర్మించిన జీపీ బిల్డింగ్ గ్రంధాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధి, ఇతర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ జేర్రిపోతుల రాములు గౌడ్, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య, మండల పార్టీ అద్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, రైతు సంఘం జిల్లా మాజీ అద్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి, సర్పంచ్లు చిర్ర మల్లయ్య యాదవ్, అనిరెడ్డి నాగలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, వేములపల్లి మండల యువజన అద్యక్షులు పిండి సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ తరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి నుండి హైదారాబాద్‌కు బస్ సర్వీస్




**తిరుమలగిరి అక్టోబర్ 03 మనం న్యూస్ః** మండల కేంద్రం నుండి దేవరుప్పల, నెల్లుట్ల బైపాస్ మీదుగా ఉప్పల్ వరకు తొర్రురు డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్‌ను డిపో మేనేజర్ కే ప్రమీలా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ రంజిత్‌రెడ్డి, ఎసిడిలు ఆర్ఎస్‌ప్రవీణ్‌కూమార్, యాదగిరి, శ్రీనివాస్, యాకూబ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గోన్నారు.

## పాపన్న విగ్రహా ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలి



**తుంగతుర్తి అక్టోబర్ 03 మనం న్యూస్ః** మండల కేంద్రంలో ఈ నెల 5వ తేదిన సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహా ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని గౌడ సంఘం జిల్లా నాయకులు గుండగాని రాములు, తునికి సాయిలు గౌడ్‌లు కోరారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి తూర్పుగుడెం గొట్టిపర్తి గానుగుబండ గ్రామాలలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... విగ్రహా ఆవిష్కరణకు మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్, రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికూమార్, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గొపగాని వెంకటనారాయణగౌడ్‌లు హజరుకానున్నట్లు తెలిపారు. ఈ విగ్రహా ఆవిష్కరణకార్యక్రమానికి గౌడ కులస్తులు, బహుజనులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచ్ అబ్బగాని పద్మ, యాదగిరి, లచ్చయ్య, తదితరులు పాల్గోన్నారు.

## మేరి సంఘం నూతన సంఘం ఎంపిక



**తిరుమలగిరి అక్టోబర్ 03 మనం న్యూస్ః** తుంగతుర్తి నియోజకవర్గంలోని 9 మండలాలకు చెందిన మేరి సంఘం అధ్యక్షులు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి ఆ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ అధ్యక్షుడుగా రామగిరి సోమయ్య, ఉపాధ్యక్షుడుగా రామగిరి నగేష్, కోశాధికారి కీర్తిరాజు, కార్యదర్శి కీర్తి సీతారాములు, సభ్యులుగా ఉపేందర్, తదితతరులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్త..!

- పేద వర్గాలకు చేయూతకే మొదటి ప్రాధాన్యత..!
- సంక్షేమ పథకాల అమలు బీ ఆర్ ఎస్ కే సాధ్యం..!
- హ్యాట్రిక్ విజయం అందించాలి..!
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





**మిర్యాలగూడ అక్టోబర్ 03 (మనం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవవర్గానికి మరిన్ని నిధులు అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు వెల్లడించారు. మంగళవారం వేములపల్లి మండలం పరిధిలో 7.65 కోట్లతో చేపట్టిన చెక్ డ్యాంలు, జీపీ బిల్డింగ్ నిర్మాణాలను ప్రారంభించడంతో పాటు 2.25 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసింద్రు. అనంతరం పట్టణంలోని ఫంక్షన్ హాల్లో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 464 మంది షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి లబ్ధి దారులకు 4.24 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో లోకల్ ఎమ్మెల్యే ఒకరు ఉంటే ప్రభుత్వం మరోకటి ఉండేదని, ఈ నేపథ్యంలో మిర్యాలగూడ నియోజకవర్గానికి సరైన ఫండ్స్ రాక అభివృద్ధి ఫలాలు అందని పరిస్థితి ఆనాడు ఉందన్నారు. ప్రస్తుతం మిర్యాలగూడ నియోజకవర్గానికి అవసరమైన నిధులను తెచ్చేందుకు అసెంబ్లీలో చర్చించడంతో పాటు ప్రత్యేకంగా సీఎం కేసీఆర్ ను, మంత్రి కేటీఆర్ ను కలిసి ప్రతిపాదనలు ఇచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు. చెక్ డ్యాంల నిర్మాణంతో పాటు లిఫ్ట్ ఇరిగేషన్లకు, ఇతర నిర్మాణ పనులకు వేలకోట్లను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అన్ని సంక్షేమ పథకాల అమలులో పేద వర్గాలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాదు లాంటి సిటీలకు పెద్ద ఎత్తున విదేశీ, ఇతర రాష్ట్రాల కంపెనీలు వచ్చి పెట్టు బడులు, పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తుండటంతో రాష్ట్రానికి ఆదాయాన్ని వస్తుండగా సంక్షేమ పథకాలకు మళ్లిస్తున్నారన్నారు. కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంతో నే సంక్షేమ పథకాల అమలు సాధ్యమన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి గారు, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా డి.సి.యం.ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం సంపత్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, జడ్పీటిసి లలితా హతిరం నాయక్, ఇరుగు మంగమ్మ వెంకటయ్య, కుర్ర సేవ్యా నాయక్, ఎం.పి.పి నూకల సరళ హనుమంత్ రెడ్డి, నందిని రవితేజ, పోకల శ్రీ విద్య రాజు, ధనావత్ బాలాజీ నాయక్, పుట్టల సునీత, జిల్లా కో ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, వైస్ ఎంపిపి పాదురి గోవర్ధిని, అమరావతి సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఫ్యాక్స్ చైర్మన్లు, మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, పట్టణ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యువతి, యువకులకు అండగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి, అక్టోబర్ 3 (మనం న్యూస్):** ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్వంత నిధులతో భువనగిరి పట్టణ యువతకి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లను మంగళవారం అందజేశారు. స్థానిక భువనగిరి పట్టణంలోని %ూఖ% ప్యాలస్ గార్డెన్స్ లో 2,500 మందికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి డ్రైవింగ్ లైసెన్సులు అందజేసి మాట్లాడుతూ యువత రూ.2,000పెట్టి లైసెన్స్ తీసుకోవాలంటే వారి ఆర్థిక పరిస్థితులకు ఇబ్బంది ఉండొచ్చునని, వారు చదువుకోడానికే డబ్బులు ఖర్చవుతుంటాయని, అదేవిధంగా రోడ్డుపై వెళ్తూ ఉంటే ఏదైనా జరగరాని సంఘటన జరిగిన మనం ఎదుటి వాహనంకు ఢీ కొట్టిన లైసెన్సు లేనిచో ఇన్సూరెన్స్ రాదు కనుక లైసెన్సు అవసరం ఎంతైనా ఉంటుందని అన్నారు. యువత మీద వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని, యువత బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సాధించాలని, ఈ లైసెన్స్ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. లైసెన్స్ లేకపోతే రోడ్డుపై వెళ్తుంటే ట్రాఫిక్ పోలీస్ వారు ఆపి డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే చాలాన్ వేయడం జరుగుతుందని, అదే లైసెన్స్ ఉంటే చాలాన్ల బారిన పడకుండా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, రైతు సమన్వయ సమితి కో కన్వీనర్ కొలుపుల అమరేందర్, ఎడ్ల రాజేందర్ రెడ్డి, జనగాం పాండు, దిడ్డికాడ భగత్, ఇట్ట బోయిన గోపాల్, ఏవి కిరణ్ కుమార్, భాష బోయిన రాజేష్, సిద్దుల పద్మ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

- హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రికార్డ్ సృష్టిస్తారు - టిఆర్ఎస్ లో భారీ చేరికలు - డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట అక్టోబర్ 3 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కెసిఆర్ దూర దృష్టితో తెలంగాణ రాష్ట్రంలో తీసుకున్నటువంటి నిర్ణయాలతో అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గొంగిడి నిలయంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ నుండి సుమారు 300 మంది కార్యకర్తలు పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక రంగంతో పాటు అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయంలో వెనుకబడిన రాష్ట్రంగా తెలంగాణ ఉండేదని ప్రస్తుతం దేశానికే ధాన్యాగార భాండాగారం అయిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానటువంటి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న యని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి సుమారు 300 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రపరికరాలు

– పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్



**హుజూర్‌నగర్,అక్టోబర్3,మనంన్యూస్:** సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడీపై ఇస్తున్న యంత్రపరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణంలో సహకార సంఘం ద్వారా ఇఫ్‌కో కంపెనీ వారి సౌజన్యంతో మంగళ వారం రైతులకు డ్రోన్‌స్ప్రేయర్ పనితీరును రైతులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ సాగులో మందులు పిచికారి చేయుటకు రైతులు వ్యవసాయ కూలీలను అధికమించేందుకు డ్రోన్‌స్ప్రేయర్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో పులిచింతల నరేందర్‌రెడ్డి, ఇఫ్‌కో ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి



**దామరచర్ల సెప్టెంబర్ 3( మనం న్యూస్ ):**మిర్యాలగూడ లిగౌరవ నల్లమోతు భాస్కర్ రావు గారి నాయకత్వంలోలి ఫంక్షన్ హాల్లో దామరచర్ల గ్రామానికి చెందిన వారికి మంజూరైన లికల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలి కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి గారు లలిత హాథిరాం నాయక్ గారు నందిని రవితేజ గారు లు సోమ్ సైదిరెడ్డి బాల లక్ష్మి సత్యనారాయణ అనంత లక్ష్మి శ్రీనివాసరెడ్డి మాజీ డైరెక్టర్ కందుల నాగిరెడ్డి ఉద్యమకారులు సీనియర్ నాయకులు కొండారపు నాగేశ్వరరావు శ్రీనివాస్ నాయుడు ఏ లిబైరం గోపి దామరచర్ల మండల యువజన విభాగం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ఈ పంచాయతీ టెక్నికల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**నల్లగొండ, అక్టోబర్ 3 (మనం న్యూస్) :** పంచాయతీరాజ్ శాఖలోని ఈ పంచాయతీ టెక్నికల్ విభాగంలో వివిధ హెూదాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని ఈ పంచాయతీ టెక్నికల్ విభాగం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి ఇచ్చినప పిలుపుమేరకు మంగళవారం . ఈ పంచాయతీ టెక్నికల్ సిబ్బంది కలెక్టరేట్ ఎదుట సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా సమ్మెశిభిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పేస్కేల్ అమలుచేసి ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. ఈ- పంచాయతీ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలుచేయాలన్నారు. మహిళా ఉద్యోగులందరికి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు. ఆరోగ్యబీమా కల్పించి ఆరోగ్యభద్రత ఇవ్వాలన్నారు. ఉద్యోగులలో ఉవరైనా మరణిస్తే వారి కుటు సంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిచే విధంగా అన్ని సైకర్యాలు వసతులు వర్తింపచేయాలన్నారు. తమ సమస్యలు పనిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి మాలోతు సందీప్, తండు లింగస్వామి, డివిజన్ ఇంచార్జీ ఉనేందర్, కందుల వెంకన్న, గోవిందరాజు, శివ, లచ్చిరాంనాయక్, మహిళా ఆపరేటర్ కోఆర్డినేటర్ రజియాబేగం, నాగవ రాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.